**WANTED**

అనతి కాలంలోనే అశేష
ప్రజాదరణ పొందిన తెలంగాణ
చౌరస్తా డిజిటల్ దినపత్రికకి
ఉమ్మడి వరంగల్, కరీంనగర్
జిల్లాలల్లో నియోజకవర్గాల వారిగా
రిపోర్టర్స్ కావలెను.అనుభవం
ఉన్నవారికి ప్రియార్టీ ఉంటుంది

సంప్రదించాల్సిన నెంబర్లు:
8328571871, 8897273714



# తెలంగాణ చౌరస్తా

Voice Of Democracy

epaper.tcnewsdaily.com
www.tcnewsdaily.com

సంపుటి: 01 సంచిక:97

24 క్యారెట్లు 125,669.00 | కిలో వెండి 1,49,547.00 | tcnewsdaily | 30.10.2025 గురువారం, హైదరాబాద్






# మొంథా బీభత్సం

- రాష్ట్రంలో భారీ వర్షపాతం నమోదు
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- వంతెనల పైనుంచి ప్రవహిస్తున్న వరద
- వరద ఉద్ధృతికి పలు చోట్ల రాకపోకలు బంద్
- ఖమ్మం జిల్లా ఏరులో కొట్టుకుపోయిన లారీ
- పలు జిల్లాల్లో విద్యా సంస్థలకు కలెక్టర్లు సెలవులు
- గౌరికుంటతండాలో ఇళ్లల్లోకి వరద నీరు
- ఉస్మాన్‌సాగర్ 10 గేట్లు ఎత్తివేత
- మూసి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం
- హైదరాబాద్ లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్

“ తెలంగాణపై మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. నల్గొండ జిల్లా దేవరకొండలో తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తుంది. కొమ్మపల్లి గురుకుల పాఠశాల చుట్టూ వర్షపు నీరు చేరింది. పాఠశాలకు సమీపంలో వాగు ఉండటంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. దీంతో సమాచారం అందుకున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, విద్యాశాఖ అధికారులు కొమ్మపల్లి గురుకుల పాఠశాలకు చేరుకుని పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. గౌరికుంటతండాలో ఇళ్లల్లోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొంథా తుపాను భారీ వర్షాల కారణంగా పలు జిల్లాల్లో విద్యా సంస్థలకు కలెక్టర్లు సెలవు ప్రకటించారు. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ఇచ్చారు.

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం వీరిశెట్టిపల్లి గ్రామ సమీపంలోని కాగ్న నదిలో ప్రమాదవశాత్తు పడి కొట్టుకుపోతున్న ఓ వ్యక్తిని ముగ్గురు యువకులు కాపాడారు. యాలాల మండలం అగనూరు గ్రామానికి చెందిన నరసింహులు నది ప్రవాహంలో కొట్టుకుపోవడాన్ని గమనించిన వీర్ శెట్టిపల్లి గ్రామస్థులు వెంటనే తాడు తెప్పించి ఒడ్డువైపు రావాలంటూ అతనికి వినపడేలా కేకలు పెట్టారు. అంతలోపే గ్రామ యువకులు శ్రవణ్, హరీష్ కుమార్, శంకర్ నది వద్దకు చేరుకొని తాడు విసిరారు. శంకర్ తాడు పట్టుకొని ఒడ్డుపై ఉండగా హరీష్, శ్రవణ్ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వాగులోకి దిగి వెంటనే నరసింహులుని ప్రవాహం నుంచి లాక్కొని ఒడ్డుకు తీసుకువచ్చారు. యువకుల సాహసానికి చూసిన గ్రామస్థులు వారిని అభినందించారు. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం జన్నారం ఏరులో వరద ఓ లారీ కొట్టుకుపోయింది. లారీతోపాటు డ్రైవర్ కూడా అందులోనే ఉన్నాడు. లారీ ఏన్కూరు నుంచి ఖమ్మం వైపు వెళ్తుండగా


।మిగతా 3లో।


## ప్రైవేట్ కాలేజీలకు ప్రభుత్వం ఝలక్

- రీయింబర్స్‌మెంట్ లో అక్రమాలు జరిగినట్టు పిర్యాదులు
- విజిలెన్స్ తనిఖీలకు ప్రభుత్వ ఆదేశం
- కొన్ని రోజులుగా రీయింబర్స్‌మెంట్ విడుదల కాలేజీలు పట్టు
- నవంబర్ 3 నుంచి కాలేజీలను మూసివేతకు నిర్ణయం
- ఇప్పుడే విజిలెన్స్ తనిఖీలకు ఆదేశించడం చర్చనీయాంశం
- ప్రభుత్వం ముమ్మాటికి బెదిరింపులకు పాల్పడడమే


2


## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తిచేయాలి

- ఆలస్యం ఐతే చంద్రబాబు ఆ నీటిని తరలించుకు పోయే ప్రమాదం
- ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంచితే
- కృష్ణానదిలో క్రికెట్ ఆడుకోవల్సిందే
- మహబూబ్ నగర్‌లో జాగృతి జనంబాటలో కల్వకుంట్ల కవిత
- అధికారంలో అందరికీ వాటా దక్కాలి
- ఎంబీసీ కులాల స్వశక్తికరణే లక్ష్యం
- బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పనిచేయాలి
- తేమ ఎంత ఉన్నా.. పత్తి, వడ్లను కొనాలి


3




## రాష్ట్రంలో పాలన పడకేసింది



“ రాష్ట్రంలో పాలన పడకేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం, మంత్రుల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని మండిపడ్డారు.

### ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

- రైతుల ధాన్యం,పత్తి కొనుగోలు చేయలేని దుస్థితి
- అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం లేదు
- విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదు
- రైతుల గోస ప్రభుత్వం పట్టించుకోవట్లేదు
- ఇందిరమ్మ రాజ్యంలో వేలాది ఇళ్లను నేలమట్టం
- రిజర్వేషన్లు పేర బీసీలను సర్కార్ మోసం చేస్తుంది
- మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో :** రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని.. ఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే.. ఆ రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని నిరుద్యోగులను సీఎం రేవంత్ రెడ్డి నిట్టనిలువునా మోసం చేశారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను రేవంత్ రెడ్డి మోసం చేశారని


।మిగతా 2 లో।


## మంత్రివర్గంలోకి అజారుద్దీన్

### రేపు తెలంగాణ కేబినెట్ విస్తరణ

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కీలక నిర్ణయం
- రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా
- ఏ శాఖ కేటాయిస్తారనే దానిపై క్లారిటీ రాలేదు
- ముస్లిం వర్గానికి మంత్రి పదవి అనవాయితీ
- ప్రస్తుతానికి కేబినెట్ లో 15 మంది
- మరో ముగ్గురికి దక్కనున్నా అవకాశం
- మంత్రిగా అజారుద్దీన్ ఖరారు కావడతో మారో ఇద్దరిని వరించనున్న అదృష్టం


2లో




## నా శాఖను సీఎం హైజాక్ చేశాడు

### సీఎం రేవంత్ పై కోమటిరెడ్డి అసంతృప్తి ?

- నేను లేకుండా నా శాఖలో సభ ఎలా..
- సన్నిహితుల దగ్గర వెంకట్ రెడ్డి అసహనం
- దిల్ రాజు కూడా దీనికి ప్రోత్సహం
- అదేం లేదంటున్న ప్రభుత్వ వర్గాలు
- సినీ కార్మికుల ఓట్లు కోసమే సీఎం సభ
- మంత్రులతో పొసగని సీఎం రేవంత్ రెడ్డి
- వరుసగా మంత్రులతో వివాదాలు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:** మంగళవారం జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డికి సినీ కార్మికుల అభినందన సభ జరిగింది. ఈ సభకు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాలేదు. ఆయన తన శాఖ పని మీద ముంబైలో ఉన్నారు. తాను లేని సమయంలో సభను ఏర్పాటు చేయడంపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి సన్నిహితుల వద్ద అసంతృప్తి వ్యక్తం


।మిగతా 2 లో।




## నదిలో పడవ బోల్తా.. 24 మంది గల్లంతు

- ప్రమాద సమయంలో పడవలో 28 మంది
- రాత్రి కావడంతో సహాయక చర్యలకు ఆటంకం
- ప్రమాదంపై సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం


2